# అదృశ్యులైన ప్రజలను దృశ్యపరచుట

**మార్కు 14:3-9**

విద్వంసము, అల్లకల్లోలితమునకు అనేక సార్లు గురి అయిన వారముగా, మనము ప్రస్తుత ప్రపంచమందు నివసించుచున్నాము. వ్యక్తి గతముగా మనము అనేక సమస్యలు మరియు చెప్పనలని గాని స్థితిగతులు కలిగిన బ్రతుకులను సాగించుచున్నాము.

మార్కు సువార్త .14:3-9 వరకు గల వాక్యభాగమును చూచుకొందము. ఇచట మనము పేరు వ్రాయబడన ఒకానొక స్త్రీ 300 దేనారము ల వెలకలిగి, విలువైన "నార్డ్" లేక చెట్టు వేరు నుండి సంగ్రహింపబడిన అత్తరు కల బుడ్డీ తో యేసు వద్దకు వచ్చుట చూడగలము. (300 దేనారములు అనగా ఒక సంవత్సరమునకు సరిపడ కూలీ వేతనములు) ఆమె ఆ అత్తరు బుడ్డీని, పగులగొట్టి యేసు ప్రభువు శిరస్సుపైపోసి, అతనిని అభిషేకించి, అతనిని కనిపించని స్పర్శతో తనే యేసును తాకుచున్నది. ఆమె విశ్వాసమును యేసు ఘనపరచి యున్నాడు. "ఆమె నాయెడల మంచి కార్యము చేసెను....(6 వచ)తాను చేయగలిగినది చేసెను..."(8 వచ) అయితే అక్కడున్న శిష్యులు తదితరులుఆమె పట్ల తమ కోపమును వ్యక్తపరచినారు. కాని ఆమెకు యేసు ' దేవుని కుమారుడు', మెస్సియా, రక్షకుడు, విమోచకుడు, స్వస్థత  దయచేయువాడు అని రూఢిగా తెలియును. తాను చేసిన ఆకార్యము ద్వారా,పేరు వ్రాయబడని ఆమె యేసునకు నిజశిష్యురాలు అయింది. " ఎవరో" అయిన ఆమె, ఇప్పుడు యేసు చేతిలో 'ప్రేమకు'సాధనమైనది. ప్రేమించినది మరియు ప్రేమించబడినదై, విరిగి నలిగిన ప్రజల జీవితాలలోనికి సమృద్ధియైన స్వస్థత ను తెచ్చుటయందును, తను పొందిన ప్రేమను వారికి పంచిపెట్టుటయందును తోడ్పడుచున్నది. విశ్వాసయుతమైన ఒకే ఒక్క తాకిడి, అయిననేమి, అదృశ్యమైన తాకిడి, తన జీవితమందు గొప్పరూపాంతర స్వస్థతను పొందుకొనుటకు అవశ్యమైపోయినది.

ఇచట ఒక్క క్షణం ఆగి, మన పరిధికి ఆవల, ఈవల మ్రగ్గిపోతున్న పేరులేని అదృశ్యజనాంగములలో ఉన్న స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, మానసిక వైకల్యము గలవారు, దౌర్భాగ్య స్త్రీలు, దీర్ఘకాలిక, వాధిగ్రస్తులు, మత్తు పానీయ బాధితులు, గృహహింసగలవారు,అవివాహితులు, లైంగికహింస బారినఉన్న పిల్లలు, వివిధరకములుగా లైంగిక వేదింపుల భాదితులు, వివిధ నమ్మకముగలవారు, కులాంతర వివాహితుల ుమరియు ఇతరులను గూర్చి ఆలోచింతము. కోపతాపముల మధ్య వీరిని మనము హీనముగా తీర్పు తీర్చి,ద్వేషిస్తూ, వెలివేస్తూంటాము. ఇప్పుడు "ఈమె జోలికిపోకుడి, ఈమెను ఎందుకు తొందరపెట్టుచున్నారు?" (వచ.6) అని ఆమె  పక్షంగా యేసు పలికిన మాటను వినవలసిన ఆవశ్యకత వున్నది.

(వచ.9) " ఎక్కడ ఈసువార్త ప్రకటింపబడునో, అక్కడ ఈమె చేసినదియు జ్ఞాపకార్థముగా ప్రశంసింపబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను."

**ఆలోచనకు ఆహారము:**

1) నీ పరిధిలో,నీకు తెలిసినట్లుగా ఊరుపేరుతెలియని వారినెవరినైనా నీవు నిర్లక్ష్యపరచి,పెడచెవిన పెట్టావా?ఆలోచించి గుర్తించుము.
2) అటువంటి విరిగి నలిగిన వారిని వెదకి, గుర్తించి, వ్యక్తిగతముగా నీవేమైనా చేయగలవా?
3) సంఘమునకు, ఆరోగ్య అక్కరను పర్యవేక్షించు సంస్థలకు,జీవమును ప్రసాదించు తాకిడిని ఇవ్వగలగే రీతిగా పటిష్ఠమైన సూచనలను చూపగలవా?

**ప్రార్థన:**

ప్రజలందరికీ ప్రియుడైన దేవా,

విరిగినలిగిపోతున్న వారివైపు చూచునట్లు మా కన్నులను తెరువండి. దిక్కుదెసయు లేని వారు పరిరక్షింపబడునట్లు, స్వస్థతచెందునట్లు, కాపాడబడునట్లు సహాయము చేయండి. మేము అటువంటి వారికి సమృద్ధి జీవమును, స్వస్థతను ఇచ్చు సాధనములుగా యుండి, విశ్వాసమును బలపరచి ,ధైర్యమును ప్రసాదించు యేసునాథుని చెంతకు వారిని నడిపించునట్లు దయచేయుము తండ్రీ, ఆమెన్

డా॥ సునీత నరోనా,

(అసి, ప్రొపెసర్ & డీన్ పోస్టుగ్రాడ్యుయేట్ ప్రోగ్రాం, యునియన్ బిబ్లికల్ సెమినరి, పూణె)

# రక్షకుని తాకేందుకు ఉన్న అడ్డంకిని తొలగించుట

**మార్కు:6 : 53 - 56**

ఎర్రటి ఎండ వేడిమిలో, ఎడారి ప్రాంతములో దారితప్పిపోయి, దిక్కుతోచని స్థితిలో దప్పికతో తిరుగాడుచున్న ఒక యాత్రికుని తలంచు కొందము. కొన్ని మీటర్ల దూరములో తనకు చేరువగా, ఉచిత చల్లని నీరు గల పెద్దకుండలు గల నీటి నిల్వ ప్రదేశమున్నది. తనకు అంత సమీపంలో నీరు ఉన్న సంగతి అతనికి తెలియదు. అలసిసొలసి, సొమ్మసిల్లిన స్థితిలో జీవమునివ్వగల నీరున్న స్థానమునకు అతడు చేరుకోలేని దయనీయస్థితిలో యున్నాడు. అతనికి సహాయము చేయుటకు,ఏ ఒక్కరు వెళ్ళకపోతే అతని ప్రాణము, క్షణములో గతించిపోవును.

నేడు మన చుట్టూర అలాంటి అవసరత గలవారు ఎందరో ఉన్నారు. వారి అవసరతలు వివిధరీతులుగా అనగా భౌతిక, మానసిక, సామాజిక, ఆర్థిక, ఉద్వేగ మరియు ఆత్మీయ సంబంధితమై యుండవచ్చు. సమస్త ఆశలు కోల్పోయి, నిరాశ, నిస్పృహలతో, ఏకాకిగా మిగిలిపోయి, నిరీక్షణ లేనివారై, వేదనతో యున్నవారు ఎంతో మందియున్నారు. వారికి నిరీక్షణను, స్వస్థతను మనము చేకూర్చగలమా?

నేటి బైబిలు గ్రంథ పఠనము నుండి 3 పాఠములను క్లుప్తంగా ధ్యానించుదము.

**మొదటిగా,**ప్రజలు యేసును గుర్తించినారు. వారు యేసును, 5000 మందికి ఆహారము పెట్టిన ఆశ్చర్యకరుడుగాను, దయ్యముల నుండి విడిపించి,రోగులను స్వస్థపరచి, చనిపోయిన వారిని లేపిన వానిగాను గుర్తించినారు. ఏ వైద్యుడు స్వస్థపరచలేక పోయిన, తీవ్ర రక్తస్రావరోగము కలిగిన స్త్రీని ఆయన బాగుచేసినాడు. మొదటి మెట్టుగా,క్రీస్తులో దాగియున్న 'గుర్తించే ప్రభావమును,' 'కరుణించే స్వభావమును' మనముగ్రహించాలి. ప్రార్థనా పూర్వకముగా, సువార్తలను చదువుట ద్వార, మన విశ్వాసయుత నేత్రములతో, యేసును, తాజాగా చూడగలము. అప్పుడు మనము, నేటికి కూడ సమృద్ధిజీవము, స్వస్థతను ఇవ్వగల "యేసు స్పర్శను" గుర్తించగలము.

**రెండవదిగా,** అక్కడున్న ప్రజలు ఉన్నపాటున తమ వ్యాపకాలను విడిచిపెట్టి, పరుగెత్తి వెళ్ళి, రోగులైనవారిని, ఆయన ఉన్నాడని వినిన చోటుకు, మోసికొని వచ్చుటకు మొదలుపెట్టిరి. వారు మంచముల మీద మోసికొని వచ్చుటకు త్వరపడిరి. నేటి దినములలో మనము విస్తారమైన పనులు గల వారమై, ఎవరికిని సహాయపడుస్థితిలో లేక యున్నాము. మన చుట్టు మూగియున్న విరిగినలిగినవారు,నిరుపేద లు, అణగారినవారు, నిరాశ్రయులు, దిక్కుమొక్కులేనివారు, అవసరతలో యున్నవారు, మొదలగు వారిని నిర్లక్ష్యము చేయుచున్నాము. మనలను క్షమించునట్లు, దేవుని వేడుకొంటూ, మనలను సామాజిక స్పృహకలవారినిగాను, కనికరము చూపువారినిగాను, ఆయన చేయు నట్లు కోరుకొనవలయును. అప్పుడు మాత్రమే మనము అటువంటి అవసరతలున్న వారిదరిచేరి, 'యేసుప్రభువు తాకిడికి' వారిని అనుసంధానము చేసి, మనమును వారి బ్రతుకులకు, "యేసుతాకిడి"గా మారగలము.

**మూడవదిగా,** యేసు వస్త్రపు చెంగును తాకిన వారందరు స్వస్థత పొందినారు. కొద్దమందికాదు, అందరును బాగుపడినారు."యేసుతాకిడి" అను స్వస్థత శక్తి మరలా పనిచేసియున్నది. స్వస్థతను, పునరుజ్జీవమును ఇవ్వగల యేసుశక్తిని మనము విశ్వసించవలసియున్నది. మన ఆక్రందనలను ఆలకించి, జవాబులను ప్రసాదించు యేసయ్య, సమస్త మానవాలిని ప్రేమించువాడని మనము నమ్మాలి.యేసు శక్తి యందు మనము నిజముగా విశ్వాసముంచిన వారమైతే అవసరతలో యున్నవారి కొరకు ప్రార్థించగలము. యేసు ప్రేమను వారితో పంచుకొనుటయే కాక, ఆయన స్వస్థపరచుతాకిడిని పొందుకొని, బాగుపడునట్లు వారిని ఆయన యొద్దకు ఆహ్వానించగలము.

**ఆలోచనకు ఆహారము:-**

1) ఈ వారమంతయు యేసు శక్తిని, ఆయన కరుణను గుర్తిస్తూ, ఆయనను మరింత విపులముగా ఎరుగు మార్గములను గూర్చి ఆలోచింతము.

2)కనీసము ఒకరోజుకు,అవసరతలో యున్న ఒక్కవ్యక్తికైనా సహాయము చేయు సమయమును ఏర్పరచుకొనునట్లు, నీవు నీ జీవితమును సరిదిద్దుకోవడము ఎలాగో? ఆలోచించుము.

**3. అందరికి 'యేసయ్య తాకిడి" సమృద్ధి జీవమును, స్వస్థతను ఇవ్వగలదని నీవు యదార్థముగా నమ్ముచున్నావా? అట్లయితే ఈ నమ్మికను ఇతరులందరితో నీవు ఎట్లు పంచుకోగలవు?**

**ప్రార్థన:**

ప్రియ యేసు ప్రభువా, నీవు కనికరము గలవాడవని, స్వస్థత నివ్వగల ప్రధాతవని, శక్తిమంతుడవని నిన్ను గుర్తించుటలో నాకు సహాయము చేయుము. నా అవిశ్వాసము నుండి, కారుణ్యరహిత స్థితి నుండి, స్వార్థపరత్వము నుండి నేను విడుదల పొందునట్లు దయ చేయుము. నేడే నీయొక్క తాకిడిని నేను అనుభవించి, ఇతరులను నీయొద్దకు నడిపించునట్లు సహాయము చేయుమని వేడుకొనుచున్నాను తండ్రీ. ఆమెన్

# స్వస్థత దిశగా విశ్వాసయాత్ర

**లూకా 8.44:46**

మన దైనందిన జీవితములో, నిరీక్షణతో బ్రదుకుటయందు, విశ్వాసము మరియు కృప మనలను ఎంతో బలపరచునవిగా యున్నవి. రక్షించునది, స్వస్థతను ఇచ్చి సమాధానము కలిగించునదే విశ్వాసము. అది పునరుజ్జీవమును, కలయికను మరియు అంగీకారమును తెచ్చును. విశ్వాసము ద్వారానే ఒక వ్యక్తిలో స్వస్థతాశక్తి ఉద్భవించును. లూకా.8:46 లో యేసు నుడివినట్లు "ప్రభావము నాలో నుండి వెడలిపోయినది"అని పలుకుటలో తననుగూర్చి అంతర్గతంగా యున్న రెండు సంగతులను తెలియపరచెను. పరలోకశక్తిని కలిగియున్న యేసును, తానే యన్న వాస్తవమును, ఆ గొప్పశక్తిని గ్రహించి, ఇతరులకు ప్రసరింపజేయు సామర్థ్యము తనకు మాత్రమే కలదని విశద పరచుచున్నాడు. యేసు ప్రభువు ధృడముగా తనను గూర్చి, తన స్వస్థపరచుశక్తిని గూర్చి బహిరంగపరచుచున్నాడు.

పై విషయమందు స్వస్థపరచు యేసు శక్తికిని,విశ్వాసము కలిగించు రక్షణ ప్రత్యుత్తరమునకును పరస్పరసంబంధమును కనుగొనగలము. ఇచట 'విశ్వాసము'అన్న పదము కీలకమైనదై, స్వస్థతా కార్యమునందు యేసు యొక్క సంభాషణ,'విశేషమును' సంతరించుకొనియున్నది. తీవ్రరక్తస్రావ బాధితురాలైన ఆస్త్రీ యొక్క విశ్వాసము, నాటి సామాజిక స్థితిగతులు, సరిహద్దులు మరియు ఆ దేశ ధర్మశాస్త్ర చట్టముల చట్రములలో పరీక్షలనెదుర్కొనినది. అయినను మానవ నిర్మిత చట్టములు, ఎల్లలు అన్నిటికీ అతీతముగా యేసు ప్రభువు నందు, తన విశ్వాసమును ఆమె వెల్లడిపరచుట గమనార్హము. ఆమె నమ్మిక కేవలము తన శారీరక స్వస్థతకే కాక, సంపూర్ణత్వమందు పునరుద్ధరింప బడుటకు దోహదపడిందని గ్రహింపగలము.

'ముట్టుట' అనునది బహుశక్తి వంతమైనది. మనము ఇతరులను మాటల ద్వారా, క్రియల ద్వారా, ప్రవర్తనల ద్వారా తాకుతూవుంటాము. దేవుడు, రోగులకును, వేదనలో ఉన్నవారికి, నిరుపేదలకు, అణగద్రొక్కబడినవారికి, నలిగిపోయిన వారికందరికిని దేవుడే. ఆధునిక కాలంలో యున్న అసమానత్వము, విభేదములు, అన్యాయములు, లింగవివక్ష, నిరుపేదరికము, అత్యాచారములు వివిధ సామాజిక దౌర్జన్యములు,సామాజిక తొందరలు మొదలగు సవాళ్ళు మన మనసులందు రాజ్యమేలుతున్నాయి. నేడు అభాగ్యుల ఆక్రందనలు, నలిగి నవారి అరుపులు,రోదనలు కొన్ని బాహాటముగాను, మరికొన్ని, మౌనముగాను వినిపిస్తూనేయున్నవి. కాని యేసు తాకిడిలో దాగియున్న ' "నిక్షేపితశక్తి" నలిగిన స్థితి నుండి స్వస్థత లోనికి" మనలను నడిపించుచున్నది. అదే శక్తి మనపై నిలుచుండి, అవసరతలో యున్న వారికి తగిన సమయమందు సహాయపడునట్లు దోహదపడుచున్నది.

ఆ స్త్రీ యొక్క క్రియాశీలమైన విశ్వాసమును గుర్తించిన యేసు, ఆమె విశ్వాసమును ఘనపరచి, తన కుమార్తెగా స్వీకరించి, ఆమెకు పునరుజ్జీవమును ప్రసాదించెను. విశ్వాసయాత్ర అనునది నేడు కూడ అనేక జీవన స్థితిగతులమధ్య, వివిధ సామాజిక చట్టముల మధ్య, ఎనలేని పరీక్షలకు గురియగుచున్నది. అనేకులు తమ విశ్వాసయాత్రలో దేవుని యొక్క స్వస్థపరచు స్పర్శను గుర్తించలేని అంధత్వము కలిగి యున్న వారై అపనమ్మకత్వము, అనుమానము, నిరీక్షణారాహిత్యము, భయభీతులు, విసిరివేత లాంటి రుగ్మతలకు గురియగు చున్నారు. ఇలాంటి స్థితిగతులు మనలను ఆవరించియుండగా,విశ్వాసము మరియు కృపలతో నిండియున్న జీవితమునుండి తొలగిపోయి కలవరమునకు గురియగుట జరుగుచున్నది. ఈలాంటి భయానక పరిస్థితులను, అనుదినము మనము వివిధ రీతులలో ఎదుర్కొంటూ, అనవసర సణుగులను, బాధాకరమైన వైఖరిని కొని తెచ్చుకుంటున్నాము. ఇటువంటి సమయములలో, దేవుని యందు నిలుకడ కలిగి, మన విశ్వాసమును ప్రశ్నించుకొని, పరీక్షించుకొనవలసిన వారమై యున్నాము. భయభీతులు, సందేహములు మనలను అల్లుకుపోయి, ప్రార్థనలకు అల్లంత చేరువనే యున్న దేవుని మరచిపోవుచున్నాము. సరిగ్గా అటువంటి సమయమందే యేసు ప్రభువు యొక్క " శక్తి తాకిడి " యొద్దకు చేరిన వారమై ఆయన ఇచ్చు స్వస్థతను, పునరుజ్జీవమును పొందుకొనువారమై యుండవలెను.

**ఆలోచనకు ఆహారము :-**

1) దేవుడు మనలో యుంచిన అద్భుత శక్తికి సెలయేరులమై వ్యక్తిగతముగా స్వస్థత పొందుటకును, ఇతరులను స్వస్థపరచుటయందును అనుకూలురమై యున్నామా?

2) ఇతరులను తాకి స్వస్థపరచుట యందు దైవశక్తిని పొందుకొని, సరిహద్దులు దాటి, ముందుకు వెళ్ళగలుగుచున్నామా?

**ప్రార్థన:-**ఓ దేవా మా జీవితయాత్రలో విశ్వాసముతో నిన్ను తాకి ముందుకు సాగుటకు సహాయము చేయుము.నీ యందు నమ్మికయుంచి, ఈ జీవితమందు నీ చేత ముట్టబడునట్లు, తోడ్పడుము. మా బ్రతుకులయందు మీ పిలుపుకు తగినట్లు ప్రవర్తించునట్లు, మీ ప్రేమగలఆత్మను మాలోనాటింపజేసి,సంతోషము,సమాధానము పొందుకొనునట్లు మమ్మును స్వస్థపరచి,పునరుజ్జీవింపజేయుమని నిన్ను వేడుకొనుచున్నాము తండ్రీ ఆమెన్

**ఇంటిమెన్ల యాయిర్**

**కార్యదర్శి- చాప్లెన్ల విభాగము- సి.యం.ఏ.ఐ.**

దినము-5, గురువారము, 14 ఫిబ్రవరి,2019 అంశము: నన్ను ముట్టినది ఎవరు?

# విశ్వాసముతో తాకి, దేవుని స్పందను ఆహ్వానించుట

**మార్కు : 5 : 21 -34 మరియు లూకా : 8 : 42-49**

'విశ్వాసముతో తాకుట' అన్న ఈ కథ రక్త స్రావముతో ఉన్న స్వస్థపరచబడిన స్త్రీ యొక్క సంఘటనకు సంబంధించినదైయున్నది. పేరు వ్రాయబడని ఈ స్త్రీ అపవిత్రకు మారుపేరై, సామాజిక వెలివేతకు గురియై, మత సంబంధమైన జీవితము నుండి, సహవాసము నుండి కడత్రోయబడియున్నది. ఆమె దీర్ఘకాలిక, శోకభరిత స్థితి మరియు అనేక వైద్యులచేత పొందలేని నివారణ, తదితర అంశములతో ముడి పడిన తీవ్రమైన నొప్పి, యేసును బహిరంగముగా చేరి సహాయమును అర్థించే సాహసమును, అడ్డగించినది.

ఇదియుగాక, యేసు చుట్టు మూగియున్న క్రిక్కిరిసిన జనాంగములో తనెక్కడో తప్పిపోతున్న స్థితిలో, ఇక కడసారి నిరీక్షణతో ఆమె తీసు కున్న ఆఖరి ప్రయత్నమే, ఆయన వస్త్రపుచెంగును ముట్టుట అనునది. అరమరికలు లేని విశ్వాసముతో, ధైర్యసాహసముతో, ఆమె యేసు గమనమునకు ఆటంకము కలిగించుటలో, ఆయనకు ఒక అత్యవసర సందేశమును పంపినది- యాయీరు కుమార్తెను స్వస్థపరచుటకై వెడుతున్న ఆయన, దానికంటె ముందు తనపై శ్రద్ధచూపబద్ధుడు కావాలన్నదే.

ఆమె సందేశమునకు, యేసు ఒక విధముగా, తన అవగాహనకు ముందే, తక్షణస్పందన వెల్లడి చేసిన వాడాయెను. స్వస్థపరచు ప్రభావ ము తనలో నుండి పెళ్ళుబికి బయలువెళ్ళి, సత్వరమే ఆమె రక్త స్రావమును అరికట్టివేసెను! అదే ఆమె ఏకైక కోరిక - శారీరక స్వస్థత.

అయితే యేసు ఆమెను, విభిన్న రకమైన స్వస్థతావేదిక పైకి తీసుకెళ్ళెను, " నన్నుముట్టినదెవరు"? అని జనసమూహము యెదుట ము ఖాముఖిగా వేసిన ప్రశ్న ద్వారా , తన వస్త్రపు చెంగును తాకిన వ్యక్తిని, అందరియెదుట బహిర్గతము చేయుటయే కాక, తాను పొందుకొన్న స్వస్థతను, భయభీతులనెడి వలయమును చీల్చుకొని, వెలుపలికి ధైర్యముగా వచ్చి జనాంగము యెదుట వెల్లడి చేయునట్లు ఆమెకు ఆహ్వానమను మార్గమును ఆయన సరాళము చేసెను. ఆ అస్వభావిక తాకిడి విషయమందు యేసు యొక్క అనూహ్యశక్తిని ఆశ్చర్యముగా తిలకిస్తున్న పేతురుకు,యేసు కేవలము దైవకార్యములకు యేకైక స్రవంతి మాత్రమే కాక, దైవ సర్వశక్తికి మూలాధారముగా యున్నాడని అవగతమై పోయెను. అస్పృష్యత కలిగిన స్త్రీగా, ఆమెను గాటకట్టిన సమాజమునకు వ్యతిరేకంగా "కుమారీ" అని ఆమెను సంభోదించి, "నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను" అని తన భావప్రకటనను బహిరంగముగా, యేసు వెల్లడిచేసిన ఆస్త్రీ, నాటి వరకు సమాజము నుండి వెలివేయబడిన స్త్రీ అని మనము గ్రహించబద్ధులము. అయితే ఆమె ఇప్పుడు దేవుని కుటుంబములోనికి ఆహ్వానితురాలు అయినది.

"సమాధానము గలదానివై" (లూకా : 8 : 48) అని యేసు ప్రకటించి, ఆమె మానవత్వమునకు సంపూర్ణతను పునరుద్ధరించి, దేవునితో సత్సంబంధమును కలిగియుండునట్లును మరియు విశ్వాసమాజములోనికి ఆమెను సాదరముగా ఆహ్వానిస్తున్నట్లును ఆయన చేసెను. నమ్మకముతో ముట్టిన ఆమెకు దేవుడు ఇచ్చిన చక్కటి ప్రత్యుత్తరము ఇదే.

ఏదిఏమైనా, ఈ అనుహ్యసంఘటనతో ఏర్పడిన ఆలస్యము, యాయీరు కుమార్తె చావునకు కారణమైననూ, యేసు ఆ బిడ్డను చావు నుండి బ్రదికించెను! ఎట్టకేలకు ఈ సన్నివేశము పరస్పర సంఘటనలతో "విశ్వాసతాకిడి" అనుకార్యములతో దేవుని యొక్క విశేష సత్వర స్పందనలు బయలుపడ్డాయి. మరియు ఈ సంఘటన,ఇండియా దేశమందు ఆశ్రయమిచ్చి ఆదరించు సంస్థలకు సంబంధించిన విశ్వాస సమాజములకు ఒక నిర్దిష్టమైన కర్తవ్యమును తెలియజేయుచున్నది. అదేమనగా, యేసు ప్రభువును పోలియుండి, ఆయన మాదిరిని అనుసరిస్తూ, నేటి ప్రపంచములో, జనాంగములలో తప్పిపోయిన, నశించి పోయిన మానవులలో, గుర్తింపుకోల్పోయి,ఊరుపేరు లేక నలిగిన స్థితిలో, మ్రగ్గిపోయి వెలివేయబడి, నీరసించి పోయిన వారిని ఆదరించవలసిన వారమైయున్నాము.

**ఆలోచనకు ఆహారము:-**

1. ఏఏ త్రోవలగుండా మన స్వస్థతా పరిచర్యమిషన్‌లు, పరిచర్య విభాగములు కేవలము శారీరక స్వస్థతయే కాక మానవ జీవితములోని లోతైన అంశములను ఎట్లు తాకగలము ?

2. విశ్వాస సమూహములుగా,ఆశ్రయమిచ్చు సంస్థలుగా, ఆధునిక ప్రపంచములో "బహుజనసమూహం"లో నశించిపోతున్న వారి పక్షముగా  స్పృహ కలిగిన వారముగా ఎలా వ్యవహరించగలము?

**ప్రార్థన:**

ఓ దేవా,నీ యొద్దకు వచ్చువారిని త్రోసివేయని ప్రభువా! " బహుజన సమూహం" లో తప్పిపోయి, నశించి పోయిన వారి పక్షముగా, మేము వారియెడల, వారి అవసరతలకు సత్వరమే స్పందించి, కేవలము మాటలకే పరిమితమై పోకుండా, క్రియాశీలురమై ప్రవర్తించుటలో నాకు /మాకు సహాయము చేయుమని వేడుకొనుచున్నాము. దేవా నీవు క్రీస్తుయేసు ద్వారా, క్రీస్తుయేసునందు, ప్రపంచములో ఏ విలక్షణమైన కార్యమును కొనసాగించుచున్నావో, ఆగొప్ప పిలుపుకు తగినట్లు మేము, మా విశ్వాస సమూహములు, మరియు మా ఆశ్రయ సంస్థలు మనస్సాక్షితో, అంకితమై మీ సేవను జరిగించునట్లు దయచేయుమని నిన్ను వేడుకొనుచున్నాము తండ్రీ........ఆమెన్

ఫా.డా॥ జార్జ్ వర్గీస్

యూబియస్.పుణె.

## ప్రత్యేక తాకిడి యొక్క విశిష్ఠత - తృణీకరింపబడిన స్థితి నుండి స్వీకరింపబడుస్థాయికి

**మార్కు 1 : 40-45**

యేసు పరిచర్యలో దాగిన 3 కోణముల అంశములు : బోధించుట, ప్రకటించుట మరియు స్వస్థపరచుట (మత్తయి .4:23) , స్వస్థత అనునది వివిధ మార్గముల ద్వారా జరుగు ప్రక్రియ. అందులో ఒకటి అవసరతలో, విరిగి నలిగిన వారిని తాకుట (లూకా 7: 11-14 ; లూకా : 8:44-48; మార్కు 1: 40-45; మార్కు 7 : 31 - 37 ). యూదుల ధర్మశాస్త్రము ప్రకారము, శవమును, కుష్ఠరోగులను, రక్త స్రావము గల వారిని తాకుట ద్వారా యేసు ప్రభువు కూడ అపవిత్రుడుగా ఎంచబడును. యేసు యెదుట రెండు ఐచ్ఛికలు ఉన్నాయి. యూదుల ధర్మశాస్త్రమునకు కట్టుబడియుండుట లేదా కఠినమైన ఆధర్మశాస్త్రమునకు విరుద్ధముగా వ్యవహరించుట అయితే యేసు ఆ రెండవ అంశమునకే ప్రాధాన్యతను ఇచ్చుటకు నిశ్చయించుకొనెను.

బైబిలు కాలములందు కుష్ఠు వ్యాధి అనునది, భయంకరమైన వ్యాధిగా పరిగణింపబడేది. ఇది కాలక్రమేణ స్వరూపమును మార్చి వేయు వ్యాధి, కుష్ఠును గూర్చి లేవికాండము విశదముగా వివరించియున్నది (లేవి.13.14 అధ్యాయములు, సంఖ్యా 5:3) సమాజములోని లేదా పాళెములోని ప్రజలు తమను సమీపించి, తాకుట జరిగి, తద్వారా వారు అన్ని విధములా అనగా మతపరముగా, సమాజికంగా, మానసిక ముగా, భౌతికముగా సమాజమునుండి వెలివేతకు గురికాకుండునట్లు కుష్ఠరోగస్తులు తాము" అపవిత్రుడను, అపవిత్రుడను "అని అరచు కుంటూ నడవాలి. పాతనిబంధనలో రెండు పర్యాయములు మాత్రమే దేవుడు కుష్ఠరోగిని శుద్ధుని చేయుట చూడగలము (సంఖ్యా 12.10-15 ( 7 రోజులు ప్రత్యేకముగా వుంచబడుట ద్వారా ); II రాజులు 5: 1-14 ( 7 సార్లు మునుగుట ద్వారా ) నయమాను కుష్ఠువ్యాధి ద్వారా బాధపడుచున్నప్పుడు, ప్రవక్తయైన ఎలీషా యూదుల ధర్మశాస్త్రము ఎరిగినవాడై, బహుశా అతనిని వెళ్ళి, యొర్దాను నదిలో ఏడు మారులు మునిగి, శుద్ధుని కమ్మని ఆజ్ఞాపించియుండవచ్చును.( II రాజులు 5: 10)దీని ద్వారా కుష్ఠువ్యాధి కలవారు తాకబడుటకు, ఏ మాత్రము అర్హులు కాదన్నది విస్పష్ఠము. ఎలాగైతే నేమి, మార్కు 1:40-45 లో కనిపించే కుష్ఠువ్యాధిగలవాడు యేసుని గూర్చి విని, నిరాశతో సాహసించి, తను స్వస్థత పొందాలని తాపత్రయపడ్డాడు. బహుశా తాను తిరిగి తన ప్రజలతో, సమాజముతో కలసి జీవించుటకు ఆశించెనేమో. కుష్ఠరోగి మాటలను యేసు వింటున్నాడు. ' నీకిష్ఠమయితే' (వినయమనస్కుడై), నన్ను శుద్ధనిగా చేయగలవని (యేసు సామర్థ్యమును సందేహించలేదు). స్వస్థతకు నిజమూలము అయిన యేసు, విలక్షణమైన రీతిలో అతని స్వస్థపరచక తప్పలేదు. యేసు హృదయము కనికరముతో నిండిపోయి( బాషాంతరములో బహులోతైన కరుణతో) అన్ని అడ్డంకులను త్రుంచివేసి, స్వస్థపరచినాడు. అంటరాని వానిని యేసు అంటుకొనెను. (యూదా మత భోదకుల ఆచార నిబంధనల ప్రకరము కుష్ఠుని తాకిన వాడు మైల లేక అశుచి అవుదురని తెలిసినను), యేసు అతనితో నాకిష్ఠమే (గ్రీకు తర్జుమాలో " అధికారపూర్వక తీర్మానము") శుద్ధుడవు కమ్ము అనెను. తక్షణమే కుష్ఠరోగము వాని వదలిపోయెను మరియు అతడు శుద్ధిపొందెను. అతడు సంపూర్ణ స్వస్థత పొందగా, అందరును దానిని చూచిరి. మతాధిపరుల నియమ నిష్ఠలను యెరిగిన యేసు,అతనిని వారి యొద్దకు పంపి,తను పొందిన,పరిపూర్ణ స్వస్థత గల దేహమును, వారికి చూపించమని కుష్ఠుగలవానికి చెప్పెను.అయితే,అతడు బయలు వెళ్ళి బాహాటముగా దాని గూర్చి ప్రకటించెను(భాషాంతరములో మించిన స్థాయిలో ప్రకటించుట).దైవిక స్పర్శ అతనిని " తృణీకరింపబడిన స్థితి" నుండి "స్వీకరింపబడుస్థితి" కి తోడుకొని వెళ్ళినది. మనము కూడ ముక్కచెక్కలయిన ప్రపంచమందు, అనగా కులపరముగా, లింగపరంగా భయానక వ్యాధిపరంగా విడిపోయిన గోడలు గల సమాజమందు నివాసము చేయుచున్నాము.మనము ఆధునిక సాంకేతికత యను 'నిచ్చెన' అగ్రభాగమందు నిలబడియున్నను, ఇతరులను అంటరాని వారినిగా పరిగణించే దుష్ఠసంస్కృతి సంఘములందును, సమాజము నందును నెలకొని యుండుట శోచనీయము. యేసుకు శిష్యులమైన మనము, వేర్పాటుకు మూలమైన కఠినాత్మక గోడలను కూలద్రోసి, ముక్కచెక్కలయిపోయిన సంఘమును మరియు సమాజమును పునర్నిర్మించుటకై కోరబడియున్నాము.

**ఆలోచనకు ఆహారము:**

1. నిజమూలమైయున్న యేసు చేత నీవు తాకబడుటకైనను. లేదా నీవు ఆయనను తాకుటకైనను ఒప్పుకొందువా?

2. విశ్వాసముతో యేసును తాకకుండ ఏ విషయము నిన్ను అడ్డగించుచున్నది?

3. ఇతరుల జీవితములను నీవు తాకునట్లు, ఈ దినమున రూఢియగు అవకాశమును పొందుపరచుకొందువా?

**ప్రార్థన:-**

ప్రభువా, నా జీవితమందు పునరుద్ధరణ పొందునట్లు నీ యొక్క విశేషతాకిడిని దయతో అనుగ్రహించుము. తృణీకరింపబడి, చింతక్రాంతులయిన వారి జీవితములను నేను తాకునట్లు దయచేయుము. నీ నేత్రముల గుండా, నేను ఇతరులను చూడగలుగునట్లు కృపచూపుము తండ్రీ ఆమెన్

# సమాజములు : దైవతాకిడి గల స్రవంతులు

**అపో: కార్య. 3: 1-10**

"నన్ను ముట్టినది ఎవరు ?" అన్నది - వేదనాభరితమవుచున్న మానవాళితో సంఘీభావము కలిగిన దేవుడు వెలిబుచ్చిన పలుకు- ఆది కాండము మొదటి మూడు అధ్యాయములు, సృష్టి వృత్తాంతమును గూర్చి తెలియపరిచిన వర్ణనలో, రూఢిగా ఉన్న ఆదరణకరమైన సందేశమేమనగా, దేవుడు తన "హస్తతాకిడి" తోనే మానవులను సృజించెను అనునదియే. మానవజాతి యెడల, దేవునికున్న ప్రగాఢ కోరికను, హృదయవాంఛను మానవచరిత్ర యావత్తులోను, బైబిలునందు అగుపడు ఇశ్రాయేలు జనాంగమందును, ప్రత్యక్షపరచుచున్నాడు.

దైవమానవ సంబంధిత వ్యవహారములలో సువార్తలు వివరించే అద్భుతములు, స్వస్థతలు, శక్తివంతమైన కోణములో కనిపించుచున్నవి. విశేషముగా, దైవికజనము, ఎప్పుడెప్పుడు కష్టసమయములగుండా వెడుతున్నారో,వారితో పాటు తన సన్నిధి నిత్యము ఉన్నదనిదేవుడు ధృవీకరిస్తూయున్నాడు. 'నన్ను ముట్టిన దెవరు?' అన్న, యేసు ప్రశ్న వేయబడిన, సందర్భము , ఒకానొక వేదనతో నలిగిపోయిన స్త్రీ, గొప్ప స్వస్థత పొందిన సన్నివేశములోనిదైనను,అది క్షీణదశలో నలిగిపోతున్న మానవజాతిపట్ల దేవునికున్న మహాప్రణాలిక లో భాగమై యున్నదని గ్రహించవలయును. అది యొక స్త్రీ, యేసు వస్త్రమును ముట్టుట ద్వారా జరిగిన వైనమైననూ, యేసు ప్రశ్న" నేను ఎవరిని ముట్టినాను" అని కాదు కాని " నన్ను ముట్టినది ఎవరు?" అన్నదే.

అపోస్తలుల కార్యముల గ్రంథములో 3వ అధ్యాయము, 1-10 వచనాలలో పేర్కొనబడిన స్వస్థత కథ, స్వస్థతాపరిచర్యలు జరిగిస్తున్న సమాజములకు, ఒక మహా అంశమును అందించుట ప్రాముఖ్యామైయున్నది. ఆ వృత్తాంత వివరము లో పేతురు మరియు వేదన బాధితుడైన మానవుని మధ్య జరిగిన " తాకిడి" ని చూడగలము. "వానికుడిచెయ్యి పట్టుకొని లేవనెత్తెను"- ఇది పేతురు చేసిన ప్రత్యక్ష చర్య.

పేతురు నిర్వహించిన ఈ క్రియలో నుండి మనం 3 బైబిలు సత్యములను గ్రహింపవచ్చును.

**1) మానవుని స్వాభావిక స్థితి: శృంగారమను దేవాలయపు ద్వారము నొద్ద యున్న " గుర్తింపబడని అవసరత" లో యున్న మానవుని దయనీయస్థితి.**

ఇక్కడ మనం చూస్తున్న వ్యక్తి దైవ సాన్నిధ్యములో ఉన్ననూ, అతడు ఇతరుల దయపై ఆధారపడి బ్రదుకుచున్నాడు తప్ప,దైవసన్నిధిలో లభ్యమయ్యే పరిపూర్ణ శక్తిని పొందలేని వాడుగా యున్నాడు. అనేక విషయములందు అతడు పరిమితమైన బ్రదుకునే కలిగియున్నాడు తప్ప సాధారణమైన జీవితము అతనిలోలేదు. వింతైన విషయము ఏమనగా, శృంగార దేవాలయ ద్వారమునొద్ద కూర్చునియున్న, గుర్తింపుకు నోచుకోబడని , ఆవ్యక్తి ఏదేని యొక్క మానవుని తాకిడి కొరకు, ప్రేమ కొరకు ఆశతో వేచి చూచుచుండుటయే.

**2) దైవిక స్వస్థత అనెడి స్రవంతి, స్వస్థపరచు సామర్థ్యము గల దేవుని పై పేతురుకున్న రూఢి అయిన నమ్మిక.**

విరిగినలిగిన ఆ మనుష్యుడు పొందుకున్న గొప్ప స్వస్థత సాకారము వెనుక,పేతురుకున్న అంకితభావము కారణమైయున్నది. అందరూ ఆ వ్యక్తిని, చూస్తూ వెళ్ళిపోతున్నారు కాని స్వస్థపరచు దేవుని శక్తిపై పేతురుకున్న అపారనమ్మిక, ఆ బాధితుని బ్రతుకులో గొప్పదైన, విభిన్నమైన మార్పును కలిగించినది. " స్వస్థత " అనెడి స్రవంతి దేవుని యొద్ద నుండి యే ప్రవహించుచున్నదన్న గ్రహింపు, స్వస్థత పరిచర్యలో పాలుపంచుకుంటున్న మనందరికీ ఒక ప్రాముఖ్యమైన పాఠముగా యున్నది. మనకున్న అల్పవిశ్వాసము వలన కొన్ని పర్యాయ ములు, దేవుని మహాశక్తి ని శంకించి, పరిమితి చేస్తున్నాము. మన యెదుటనున్న వైద్య విజ్ఞాన శాస్త్రము, ఆధునిక వైద్య పరకరములనెడి వైద్య వనరులపై విపరీతముగా ఆధారపడే ఆలోచనతో, స్వస్థతా పరిచర్య అవగాహననే పరిమితం చేస్తున్నాము. స్వస్థతా పరిచర్యల్లో, మిషను ఆసుపత్రుల"గురుతర గురి" నే మరచిపోయే ప్రమాదమున్నది.స్వస్థత పరిచర్య వాస్తవముగా సంఘముల సొంత యజమాన్యంలోదాగియుండి, వారే " దైవతాకిడి" లేదా " దైవిక స్పర్శ " కు వాహకములై క్రీస్తుయేసు ఇచ్చే ' స్వస్థత శక్తి' ని మానవ జీవితాలకు, అందించు వారై యున్నారన్నది వాస్తవిక సత్యము.

**3. స్వస్థత చెందిన వ్యక్తి యొక్క నూతన స్థితి: సమాజంలో (లేదా) సంఘములో సభ్యుడు గా మారుట.**

స్వస్థత అనంతరము, వేదనతో కొట్టు మిట్టాడిన వ్యక్తి రూపాంతరము చెందియున్నాడు. దేవాలయపు వెలుపటనే పడియుండిన వ్యక్తి, ఇప్పుడు దేవాలయంలోనికి వెళ్ళి ఆనందించుట విశేషము. అతనికి భౌతిక, సామాజిక, ఆర్థిక, మరియు దైవిక ఆలయ సభ్యత్వములనెడి విశేష స్థాయి దొరికి,విశ్వాస సంబంధమైన ఆరాధికుల సమాజములో భాగస్వామ్యమునకు యోగ్యత లభించినది. దేవునితో అతనికి నవీన బందుత్వము ఏర్పడింది. ఇదంతయు సమాజమునకు చెందిన సభ్యుని అంకితభావము మరియు వారితో కలసి ఆరాధించుటకై సమ్మతించిన వాడైన స్వస్థత పొందిన వ్యక్తి ద్వారా సాకారమయ్యింది సంఘాభివృద్ధికి, స్వస్థతా పరిచర్య గొప్ప సహకారి అని గుర్తించాలి.

నేడు బాధింపబడుచున్న వ్యక్తులు పైకి పలుకలేని వారుగా వేస్తున్న ప్రశ్న " మేము అంటరాని వారమా ?" "ఎవరైనా మమ్మును తాకగలరా?" " నన్ను ముట్టుటకు ఇష్టపడు వ్యక్తి ఎవరైనా ఉన్నారా?"  దేవుడు మానవుని ముట్టుకొన్న స్థితి" లో నుండియే మానవుడు ఇతరులను తాకి స్వస్థత పరచుట అన్న దానికి మూలము దొరుకుచున్నది.

దైవిక తాకిడికి ప్రవంతులుగా ఉండుటకు మనం సిద్ధముగా యున్నామా?

**ఆలోచనకు ఆహారము :**

1. దేవునికి మనము సెలయేరులుగా ఉండి వివిధరకములుగా దోహదపడునట్లు ప్రార్థనాపూర్వకముగా మనలను మనము పరీక్షించుకుందామా?

2. క్రీస్తు చేసినట్లు, మానవుల జీవితములను తాకుట అన్న సేవలో దేవుని ప్రవంతులుగా మార్పు చెందుదామా?

**ప్రార్థన :** ప్రభువా, పరమవైద్యుడా, విరిగి నలిగిన మానవాళికి మా ప్రేమ ద్వారా, వారితో నేను మేము ఉండుట ద్వారా, నీ గొప్ప స్వస్థతా శక్తిని వారికి అందించగలిగే ప్రవంతులుగా మారునట్లు నన్ను మమ్మును నిర్మించుమని,బహు వినయముగా వేడుకొనుచున్నాము తండ్రీ. ఆమెన్

**ఇశ్రాయేల్ డేవిడ్.ఏ**

**యూనియన్ బిబ్లికల్ సెమినరి. పూణె.**